# సుబ్బులు

రచన :
శ్రీ భారద్వాజ

తన భార్య సుబ్బులుని చూచుకొని వెంకటసామి మురిసిపోయేవాడు వాళ్ళ కాపుకులంలో సుబ్బులంత అందమయిన వాళ్లులేరనీ, సుబ్బులు తనకి భార్య అవడం అతని అదృష్టమనీ సంతోషించేవాడు. అందమే గాక అందానికి తగిన నిదానం శాంతం తెలివీ అన్ని వున్నాయి ఆమెలోను. పైగా సుబ్బులు తండ్రి కుట్టు పనిచేస్తూ వుండేవాడుగాన అప్పట్లో తండ్రికి సహాయం చేయడంలో కత్తిరింపులూ అవీ నేర్చుకొని మిషను మీద కూడా కుట్టడం నేర్చుకుంది. ఆచుట్టుపట్ల వాళ్ళంతా సుబ్బులెన్నె కుట్టమనేవారు ఆమె ఆడదవటంలో ఆడవాళ్ళ రవికెలు కుట్టడంలో సహజంగా నేర్పుకలిగింది. అంతే తండ్రినిమించిన కూతురయింది పనితనంలో ననేవారు తండ్రికి కూతురు శ్రమపడ్డం ఇష్టం లేక కుట్టవద్దాన్నా తండ్రికి సహాయం చేయాలనే కుతూహలంతో చాలా శ్రద్ధగానూ సంతోషంగానూ కుట్టేది. తండ్రికి తెలీకుండా బీదసాదలకి వూరికేనే కుట్టిచ్చేది. రవికెలూ గవునులూను. వీట్లతో ఆటుతండ్రి ప్రేమకీ, ఇటు యిరుగు పొరుగు వారి ఆదరాభిమానాలకీ పాత్రురాలయినది. సుబ్బులు పెళ్ళి అయిన రెండు నెలలకే హటాత్తుగా తండ్రిపోయెడు. ఆవార్త తెలిసి చూడ్డానికివచ్చిన వెంకటసామి అసలేతల్లి లేని పిల్లాపైగా తండ్రి పోయోడామరి ఇంక దిక్కెవరూ లేరు తనతప్ప అని, సబ్బులునీ, సుబ్బులుతోపాటు ఆమె తండ్రి మిషినునూ తీసుకొని తనవూరు వచ్చేసేడు.

సుబ్బులు తండ్రి మరణానికి విచారిస్తూ అతని జ్ఞాపకార్థం అతనిమిషను చూచుకొనుచూ కొత్త వూరయినా ఇరుగుపొరుగు వారిని తన తెలివివల్ల మంచి చేసుకొనుచూ అందరిలోనూ మంచిపేరు తెచ్చుకొన్నది. భర్తకి అనుకూలంగా మసులుకొని అతని ప్రేమకి పాత్రురాలయినది,

వెంకటసామి కూడా ఆమెను మనసు నొచ్చుకోకుండా మెదిగేవాడు. ఆమె ఆనందం కొరకు ఎంత శ్రమయినా పడేవాడు, ఎంతఖర్చు అయినా చేసి ఆమెని సంతోషింపచేసి తాను తృప్తిపడేవాడు. వారి అనుకూల దాంపత్యం చూసి అందరూ మురిసేవారు. భగవంతుడికి కూడా అసూయకలిగింది కాబోలు. వెంకటసామి ఆరోగ్యం రోజుకి రోజుకి తరుగుతూంది. కూరగాయి వైద్యాలు చేయించుకున్నాడు. వాటివల్ల గుణం లేకపోగా పూర్తిగా అనారోగ్యవంతుడయినాడు. సుబ్బులు బలవంతాన్ని, తప్పనిసరిగా పెద్ద డాక్టరు వద్దకి వెళ్లేడు. చాలా నీరసంగా వుండుటచే పనిచేయకూడదు విశ్రాంతి తీసుకొని పాలూ పండ్లూ తీసుకోవాలన్నాడు డాక్టరు. ఆమాటలువిన్న వెంకటసామికి వ్యాధితోపాటు మనోవ్యాధికూడ ప్రారంభమయింది. ఈ విషయాలు సుబ్బులుకి చెప్పక తన మనసులోనే పెట్టుకొనుటచే, ప్రతినిమిషం అతనిని ఈసమస్య పీడించుటచే దినదినానికి చిక్కి శల్యమగుచున్నాడు. సుబ్బులు భర్తను చూచి కుమిలిపోవుచున్నది. ఆరాతీయగా ఆఖరికి విషయం సుబ్బులికిచెప్పేడు. దానికింత విచారించడం దేనికని తన నగానట్రా అమ్మి ఆరోగ్యం చూచుకోమని సలహాయిచ్చింది. పట్నవాసంలో ఖర్చులెక్కువని అయితే పల్లెటూరు నీళ్లూ ఘాలీ మంచిదని సుబ్బులు మేనమామ వున్నాడని అయితే ఏమి ఆదగ్గిరున్న పల్లె చేరేరు. ఈసంగతి తెలిసి మేనమామవచ్చి వీరినిచూచి వెళుతూ వెళుతూ సుబ్బుల్ని పిలిచి ఇలాగకూర్చుని తింటే ఈడబ్బు ఎంతకాలం వస్తుంది గనక నేపనిచేసే మిల్లులో నాభార్య కూతురూ అందరూ పనిచేస్తున్నారు కాబట్టి నీవూ పనిచెయ్యి కాస్త చన్నీళ్ళకి వేడినీళ్లతోడవుతాను అని సలహాఇచ్చి మరీవెళ్ళేడు.

భర్తకి కావలసిన సదుపాయాలు చేయడానికి డబ్బు అవసరం కాబట్టి సుబ్బులు తనకష్టపడి పనిచేసి అయినా అతని ఆరోగ్యం కాపాడడానికి కంకణం కట్టుకొనుటచే భర్తకి నచ్చచెప్పి మేనమామద్వార మిల్లులో పని సంపాదించింది.

భర్త ఆరోగ్యం కాపాడడానికి అవసరమయిన డబ్బు సంపాదించ గలుగుచున్నా మన్న తృప్తితోటి పని చాలాఉత్సాహంగా చేసేది. తెల్లారగట్ల లేచి ఇంటిపని అంతా చూచుకొని వెంకటసామికి అన్ని సదుపాయాలూ చేసి, అతనిని వదలలేక వదలలేక మిల్లుకి వెళ్ళేది. మనిషి అక్కడా మనసు ఇంట్లోవున్న భర్తపైనా వుండేది. అయినా పనిలో లోపంరానిచ్చేది గాదు. మిల్లు కూత

కూయగానే చేతిలో పనిముగించుకొని చరచరా ఇంటికి వచ్చి వాలేది. సుబ్బులు తనకై పడేశ్రమ తల్చుకొని బాధపడేవాడు. సాయంకాల మయేసరికి సుబ్బులు రాకకై తహతహ లాడేవాడు. రాగానే కాస్సేపు వెంకటసామి దగ్గిర కూర్చుని అతని ఆరోగ్యస్థితి కనుక్కొని కాస్సేపు పిచ్చాపాటీ మాట్లాడి మరీ ఇంటి పనిలో నిమగ్నురాలయేది.

పల్లెటూరిగాలీ నీళ్ళకి అయితే ఏమి, విశ్రాంతి వల్లనయితే నేమి సుబ్బులుచేసే పోషణవల్ల నయితేనేమి, ఆమె చూపే అనురాగమువల్ల నయితేనేమి అతని ఆరోగ్యం దినదినాభి వృద్ధియగుచున్నది. సుబ్బులు మిల్లులో ప్రవేసించి కొద్దికాలమయినా మిల్లులో అందరికీ చిరపరిచితురాలయింది. ఆమె పనిమంతనానికి తోటివారు ఈర్ష పడేవారు. యజమానులు ఆశ్చర్యపడేవారు. ఇటువంటివాళ్లు పదిమందివుంటే చాలు అనుకునేవారు. ఆ మిల్లులో ఆమెకొక ప్రత్యేకత వచ్చినది.

తనపని తను చకచకా చేయడమేకాక తోటివారిచేత కూడ కబురూ కధలూచెప్పి వారికి పనిచేస్తున్నామనే భావంకలుగనీయక వారిచేతకూడా ఉత్సాహంగానూ వారికి శ్రమఅనిపించకుండా చకచక చేయించేది. సుబ్బులు వచ్చేక ఆమిల్లుకే ఒకవిధమయిన కళవచ్చింది.

ఆనాడు జీతాలిచ్చేరోజు. సాయంకాలం అనగానే అంతా మేనేజరు చుట్టూ మూగేరు. సుబ్బులుకూడా చాలా ఆదుర్దాపడుతూంది చీకటి పడిపోతుందేమో నని, శీఘ్రం ఇంటికి వెళ్లాలని అంతా తోసుకుంటూ వెళ్ళి జీతాలు తీసుకొని వక్కొక్కరే జారుకుంటున్నారు.

సుబ్బులు రెండుమూడు సార్లు అడిగింది. ఇంటివద్ద భర్త జబ్బుతో నక్కడావున్నాడు శీఘ్రంవెళ్ళాలి జీతం ఇప్పించమని కాని Manager చెవిని వేసుగోనలేదు. అందరికీ ఇచ్చి పంపుతున్నాడు. ఆఖరికి సుబ్బులు మిగిలిపోయింది నిమిషంవక యుగంగా గడువుతూ భర్తకై ఆదుర్దపడుతూ పరద్యానంగా వుండి అందరూవెళ్ళిన


**MYSORE LAMPS**




MANUFACTURED BY
THE MYSORE LAMP WORKS LTD.,
Malleswaram, Bangalore-3.
Gram: "MYSORELAMP" Phone 2026

# MYSORELAMPS

## ARE THE BEST IN THE MARKET

Used for decorations on all festivals and special occasions Like Dasara.

Test certificate obtained for general service & Train Lighting Lamps.

All lamps of 5 CP to 1500 Watts General Service Type, Flood Light Lamps of 500 and 1000 Watts, Train Lighting Lamps, Street Series Lamps and Miniature Lamps are being manufactured by us

Under Rate Contract with the Government of India and State Governments.

Agents in all the States.

**THE MYSORE LAMP WORKS LIMITED,**

MALLESWARAM :: BANGALORE-3

Telephone No. 2026, Telegram : Mysorelamp.

సంగతే గమనించలేదు. Manager పిలుపు సుబ్బులుని ఈ వూహా ప్రపంచంలో నించి బైటవేసింది. పొద్దుపోయిందన్న ఆదుర్దాతోటి గబగబా వెళ్ళి జీతం అందుకోబోయింది.

ఇంతలో సుబ్బులు చెయ్యి Manager పట్టుగో పోవడం అది గ్రహించిన సుబ్బులు తప్పించుకొని వక్క పరుగులో ఇంటికివచ్చి వెంకటసామి పాదాలమీద వాలిపోయింది ఏడుస్తూ. వెంకటసామికి ఇదిఅర్థంగాక నిర్విణ్ణుడయి చూస్తూ వుండిపోయెడు. ఆఖరికి తమాయించుకొని సుబ్బులుని చేరదీసుకొని బుజ్జగించి విషయం ఏమిటో చెప్పమని అడగగా అడగగా కొంత సేపటికి దుఃఖందిగమింగుకొని జరిగినవిషయం చెప్పింది. ఆసంగతివిన్న వెంకటసామి తోకతొక్కిన త్రాచులాగ లేచేడు. ఆ Manager ని ఇప్పుడే రూపుమాపుతానని, సుబ్బులు అతనికోపం చల్లార్సిగొప్పవారితో మనం కయ్యానికి దిగకూడదు. మనలాటిబీదలు వారితో విరోధంపెట్టుకుంటె మనకేముప్పు. ఇంత విశాల ప్రపంచంలో మనబోటి బీదలు యదార్థంచెప్పినా వినేదీ నమ్మేదీ ఎవరు? నమ్మిన ప్రపంచ గొప్పవారిని దిక్కరించదు. వారు తల్చుకుంటె మననిఏమయినా చేయగలరు వారితో మనకెందుకు ఇంక పనికి వెళ్ళకపోతే మనకి వారికిబాధవుండదు గావున వారి జోలికి వెళ్ళవద్దని అతనిని శాంతింపజేసింది. నాటినుండి పనిమానేసింది. తిరిగీ జీవితసమస్య ఎదుర్కొంది.

వెంకటసామి ఆరోగ్యం కొంచంబాగుండుటచే ఇంక నీవెక్కడికీ వెళ్ళవద్దు నేను ఏదయినాపని చూచుకుంటానన్నాడు. కాని సుబ్బులుకి అది ఇష్టంలేదు. ఇప్పుడిప్పుడే కుదుటపడుతూన్న ఆరోగ్యం పనిలోకి వెళ్ళుటచే తిరిగీ మొదటికి వస్తుందేమో నని భయం. ఎలాగయినా తనే కష్టపడి డబ్బుసంపాదించాలని అనుకుంది.

వారం రోజులుపాటు అవమానంతో ఎక్కడికిపోయి పనిచేయుటకూ తోచక బాధపడింది. భర్తకి పోషణ ఇదివరకులాగ జరగడం లేదని విచారించింది, అంతమంది కూలీపని చేయుచు నాతనికి ఆమిల్లులో స్థానంలేక పోయినందుకు కుమిలిపోయింది. ఏ అందంవల్ల తనభర్తహృదయసీమలో నివాస మేర్పరచుకొన్నదో ఏ అందంచూచి తనభర్త ముగ్ధుడు అయోవాడో, ఏఅందంవల్ల అతనిని ఆనందసముద్రమున నోలలాడించినదో ఆ అందమే ఇప్పుడు తనకి శత్రువై భర్తపోషణకి విఘాతం కలిగించినదిగదా అని, ఆ అందమే తనిజీవితమునకు ముప్పు తెచ్చినదనీ, తన అందమునకు తనే అసూయపడినది. అందర్నిలాగావుంటే తనికీ ముప్పువచ్చేది గాదుగదా అని చాలా భిన్నురాలయినది.

తన అందమే తన దురదృష్ట దేవతని బాధపడింది. ఇంతకీ అతనిభార్య చాలా అందంగా వుంటుంది! అంతకన్నా అంతంగా వున్నానా? ఆతని కెందు కిటువంటి దుర్బుద్ధి పుట్టాలి అని వగచింది. అతనికి తనవంటి అక్కాచెల్లిళ్లు లేరా? కూతుళ్లులేరా! వారియందు ఇతరులు అట్లు ప్రవర్తించిన తను సహించగలడా అని ప్రశ్నించుకుంది. నవనాగరిక ఈ ప్రపంచంలో ఇంకఇటువంటి పశుత్వం వున్నందుకు చింతించింది. తనతండ్రి అంత అల్లారుముద్దుగా పెంచినదీ బాధలుపడుటకేనా అనిదుఃకించింది. దానితో తని చిన్ననాటి జీవితము నెమరకి వచ్చింది. తన తండ్రికి తను మిషినుకుట్టుటలో సహాయముచేయుటా అందరూ తన బాగాకుదుతుందని తననె కుట్టుమనుటా ఇవన్ని జ్ఞాపకంవచ్చినది. ఎదురుగా చూపుకి అందుతూ మిషిను మూలుగుతూంది.

వెంటనే మెరపుమెరిసినట్లు అయింది. కళ్ళల్లో నూతన ఉత్సాహము ప్రజ్వరిల్లుతూంది వక్కదూకులో మిషిను వద్దకువెళ్ళి దుమ్ముదులిపి ఆయిల్ చేసింది. ఇరుగుపొరుగు వారి బట్టలు Tailer కన్నా కాణీ అర్ధణా తక్కవకి కుట్టడం ఆరంభించింది. బీదసాదలకి వూరికేనే కుట్టి ఇచ్చేది. తనవద్దనున్న డబ్బులో గుడ్డలుకొని జాకట్టూ, గవునులూ కుట్టింది మంచిమంచి ఫేషిన్లతోటి.

వెంకటసామి సాయింకాలం అవి తీసుకొనివెళ్ళి అమ్ముకుని వచ్చేవాడు. తీరికైనప్పుడు చుట్టుపట్లవున్న వారందర్నీ పోగేసుకొని వారందరికీ కత్తిరింపులు కుట్టు నేర్పేది. డబ్బుతీసుకొనేచోట తీసుకొని వూరికే చెప్పేచోట వూరికేనూ నేర్పేది, దీనితో సుబ్బులు పేరు ఆ వూరంతా మోగిపోయింది.

ఆవూళ్ళోనేవున్న వక సంపన్న గృహస్తు కుమార్తెకి కూడా కుట్టు నేర్చుకోవాలని కోరికకలిగింది. కాని అక్కడికివెళ్ళి నేర్చుకొనుటకు అహంబాధించింది. వాళ్ళమ్మ సుబ్బులుని పిలిపించి వారింటికేవచ్చి నేర్పేటట్లు ఏర్పాటు చేసింది. దాంతో ఆ అమ్మాయి స్నేహితురాండ్రకి

కూడా నేర్చుకోవా లనిపించింది. ఎన్ని ఇళ్ళకని వెడుతుంది? టయిము ఏదీ? సుబ్బులుకి పనుచేయుటకూ పాలుపోలేదు. ఆ అమ్మాయి తల్లికి సుబ్బులు నిదానం తెలివీ చూస్తే చాలా ఆనందగా వుండేది. ఏదయినా చేతెన సహాయంచేయాలనిఅనుకునివారివీధిగదిలోస్కూలు పెట్టుకొని అందరికీ నేర్పుకోమని వూరికే అద్దిలేకుండా ఇచ్చింది. దానిలో సుబ్బులుకికూడా ఆమెయందు భక్తీ గౌరవమూ ఏర్పడి ఆమెయందు చాలావినయ విధేయతలతో మెలగేది. సుబ్బులు కార్యదీక్షకి ఆమె పొంగిపోయేది. సుబ్బులువద్ద పనిచేసేవారు 5,6, గురికి తక్కువ లేరు. తనొకరి చేతిక్రింద నుండకుండా స్వతంత్రురాలయి జీవితం గడపడమే గాక, తనవలె బాధపడే తోటి ఆడవారికి అనేకమందికి తను జీవనోపాధి కల్పించుచు బీదసాదలకి బట్టలువగైరాలు దానధర్మములుచేస్తూ, వారికి కుట్టూ, లేసులు అల్లుటానేర్పి వారిచేత పనిచేయించి అవి అమ్మి వారికి డబ్బుయిచ్చుచూ, సామాన్య కుటుంబీకులకు Tailering Charges లేకుండా వారికే కుట్టునేర్పి వారే కుట్టుకొనేటట్లు చేసియూ, ఈవిధంగా బీదలపాలిటి కల్పవృక్షమైంది.

ప్రతిస్త్రీ చేతిపని నేర్చివుండవలెనని వేదికలెక్కి ఉవ్యాసము లివ్వకున్నా, అనుభవరీత్యా చేతిపనియొక్క విలువను ప్రతికుటుంబమునకూ, ప్రతిస్త్రీకీ తెలియునట్లు చేసి, వారిచే ఆచరణలో పెట్టించించి వకస్త్రీనుంచి మార్గమనుసరించిన అందరూ ఆమార్గమునే అనుసరించెదరన్న యదార్ధమును ఆమె ప్రపంచమునకు చాటినది.

సుబ్బులు ఇప్పుడు సుబ్బులు గాదు, Teacher Subbulakshmi. అందరినోటంట ఈమాట వింటున్న వెంకటసామి, ఇదివరకు తనభార్య అందాన్నే చూచి మురిసే వెంకటసామి ఇప్పుడు ఆమె తెలివి నిదానం వోర్పు శాంతం అన్నింటినిమించిన కార్యాదీక్షా చూచి మరీ మురిసిపోవుటచే అతను సంపూర్ణ ఆరోగ్య వంతుడు అయినాడు. సుబ్బులు సలహా ప్రకారం వేరే వుద్యోగ ప్రయత్నంచేయక రెడిమేడు షాపుపెట్టి అందులో వుంటూ, సుబ్బులుకి చేదోడువాదోడుగా వుంటున్నాడు.

ఈవిధముగా వారు దిక్కు లేనివారికి జీవితోపాధి చూపుటలో ఆదర్శజీవులయి జీవించుటలో తను జీవితములను సార్ధకము గావించుకొనుచు జీవించుచున్నారు.




## వేప్రిన్

దెబ్బలు, కురుపు, తామర, ఎక్జిమా, గజ్జి, సుఖవ్యాధులవలన కలిగిన పుండ్లు, తేలుకుట్టు, మూలశంఖ, కాల్పులు మొదలైనవాటిని అద్భుతంగా నివారణచేస్తుంది. కొత్త చర్మం త్వరగా వచ్చేటందుకు సహాయపడుతుంది. ప్రతి ఇంటా తప్పని సరిగా డాక్టరులా వుండితీరాల్సిన ఔషధం.

$\frac{1}{4}$ ఔ. సీసా అణాలు 9. $\frac{1}{2}$ ఔ. సీసా రు. 1.

## హాలేరిన

అతిసారానికి, జిగట, రక్తవిరోచనాలకి
అద్భుతమైన ఔషధం.

అతిసారం, జిగట, రక్తవిరోచనాలు, వాంతులు, జబ్బువల్ల వచ్చిన జ్వరం వీటిని తగ్గించును.
అసాధ్యమైన జబ్బులన్నీ ఈ మందుకి
సాధ్యమౌతాయి.

6 మాత్రలు గల పేకెట్ 6 అణాలు.

## క్యాప్సినాల్

దగ్గు, రొంపల్ని అశ్రద్ధ చూపకండి.

ఎందుకంటే ఊపిరితిత్తులలో రకరకాల వ్యాధుల్ని తీసుకొస్తుంది. అలా రాకుండా 'క్యాప్సినాల్' సహాయపడుతుంది.

దగ్గులు, రొంపలు, ఇన్ఫ్లుయన్జా మొదలైన వ్యాధుల్ని నివారణ చేస్తుంది.

6 మాత్రలు గల పేకెట్టు 4 అణాలు.

4 ప్యాకట్లకు తక్కువ వి. పి. లో పంపబడదు.

అన్ని షాపులలో దొరకును.

ది లస్టర్ మ్యానుఫాక్చరింగ్ కంపెని,

చిక్‌పేట, బెంగుళూరు సిటీ.